01 page 7_01 page 7.qxd 06-05-2026 PM 10:33 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
7 మే 2026 గురువారం పేజీలు 4

# భక్తుల సదుపాయాలపై.. సమీక్ష



**శ్రీశైలం ప్రాజెక్టు మే 6, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానంలోని ప్రతీ ఉద్యోగి కూడా భక్తుల సౌకర్యాల కల్పననే ప్రధానలక్ష్యంగా విధులు నిర్వర్తించాలని కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు అన్నారు. ఎప్పటికప్పుడు సౌకర్యాలను మెరుగుపరుస్తుండాలన్నారు. బుధవారం సాయంకాలం పరిపాలనా భవనంలోని సమావేశ మందిరములో భక్తులకు దేవస్థానం కల్పిస్తున్న సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, అన్నిశాఖల అధికారులు, అన్ని విభాగాల పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది, అన్నప్రసాద వితరణ మరియు ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న వంట స్వాములు పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ దర్శనం ఏర్పాట్లు, మంచినీటి సదుపాయం, అన్నప్రసాదవితరణ, ఉచిత ప్రసాదవితరణ, శౌచాలయాల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణలాంటి మౌలిక వసతులపై భక్తుల నుంచి 90శాతం సానుకూలత స్పందన ఉండాలన్నారు. అందుకనుగుణంగానే ఉద్యోగులందరు విధులు నిర్వర్తించాలన్నారు. ముఖ్యంగా వంటకాల ప్రామాణీకరణపట్ల శ్రద్ధ వహించాలన్నారు. కాగా అన్నప్రసాదవితరణలో ప్రతీరోజు కూడా తాజా కూరగాయలను మాత్రమే వాడాలన్నారూ. విధంగా తరగాలన్నారు. అన్నప్రసాదవితరణలో భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. ప్రతీ హాలును కూడా సిబ్బంది ప్రత్యేకంగా నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు.

## కామాంధుడికి అరగుండు..
# చెప్పుల దండ..!

- వివాహిత పట్ల అసభ్యంగా ప్రవర్తించిన.. యువకుడు
- దేహశుద్ధి చేసిన బంధువులు



**వివాహిత పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కామాంధుడికి బంధువులు దేహశుద్ధి చేసి.. అరగుండు కొట్టించి.. చెప్పుల దండ వేశ్వారు. గ్రామంలో నడిపిస్తూ తీవ్రస్థాయిలో దూషించారు.**



**కర్నూలు, మే 06, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికెర గ్రామానికి చెందిన రాజశేఖర్ జులాయిగా తిరుగుతుంటాడు. ఈ క్రమంలో మంగళవారం ఒక మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ వివాహిత భర్త ఊర్లో లేకపోవడంతో ఆమెకు ఫోన్ చేసి నీచంగా మాట్లాడాడు. ఆ విషయం వివాహిత బంధువులకు చెప్పడంతో.. వారు అప్పటికప్పుడు అతని పట్టుకొచ్చి తీవ్రస్థాయిలో దేహ శుద్ధి చేశారు. ఇంకోసారి అలా చేయవద్దు అంటూ వార్నింగ్ ఇచ్చారు. మళ్లీ బుధవారం ఉదయం పిలిపించి అర గుండు గీసి, మెడలో చెప్పుల దండ వేసి ఊరంతా తిప్పారు. గ్రామస్తులు అతనిని అసహ్యంగా చూస్తూ బుద్ధి మాటలు చెప్పారు. ఈ అవమానంతో సదరు యువకుడి కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఆ యువకుడు చేసిన పనికి అతని కుటుంబం కూడా అవమానం పాలయ్యింది. ఏది ఏమైనా ఈ వ్యవహారంలో కామాంధుడికి సరైన శిక్ష వేశారని కొందరు అంటుండగా.. మరికొందరు అలా అవమాన పరచడం తగదని.. పోలీసులకు అప్పగించి శిక్ష వేయించాల్సిందని చెబుతున్నారు. అయితే అతను చేసిన పనికి చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని కొట్టడం తప్పంటున్నారు.

• వివరాలు 2లో

# తెలుగుదేశం పార్టీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

**: నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహణ**

**కర్నూలు హాస్పిటల్ మే 6 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో నగరంలోని సి.క్యాంప్ సెంటర్ సమీపంలోని ఆర్ అండ్ బి కార్యాలయం పక్కనున్న ఖాళీ స్థలంలో నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, పార్టీ ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్‌తో పాటు వివిధ నియోజకవర్గాల ఇన్చార్జీలు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు మరియు జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ నూతన కార్యాలయ భవనం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మరియు పార్టీ పెద్దల సహకారంతో అన్ని సౌకర్యాలతో త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి నాయకులు, కార్యకర్తలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు.



# ప్రభుత్వ భూమిలో, టీడీపీ పార్టీ ఆఫీస్ శంకుస్థాపన పై మండిపడ్డ ఎస్.వి



**కర్నూలు అర్బన్ మే 6 ప్రభాతవార్త :** కర్నూలులో ప్రభుత్వ స్థలంలో టీడీపీ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్వీ మోహన్ రెడ్డిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ. 100 కోట్ల విలువైన ఆర్ బి ప్రభుత్వ అతిథి గృహానికి చెందిన 2 ఎకరాల స్థలంలో టీడీపీ నాయకులు శంకుస్థాపన చేయడం దారుణమని మండిపడ్డారు. ఇప్పటికే టీడీపీ కార్యాలయం ఉన్నప్పటికీ, మరో కార్యాలయం ఏర్పాటు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.అక్కడ నివసిస్తున్న వారిని తరిమికొట్టి భూమి పూజ చేయడం అమానుషమన్నారు. ప్రభుత్వ భవనాలను కూల్చి పార్టీ కార్యాలయం నిర్మించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సీపీ కార్యాలయం నిర్మాణ సమయంలో టీడీపీ నేతలు అడ్డంకులు సృష్టించారని, 90 పూర్తి అయిన కార్యాలయాన్ని కూడా హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అడ్డుకున్నారని విమర్శించారు. పార్టీ పేరుతో ఆర్ బి స్థలంలో షాపులు నిర్మించి అద్దెకు ఇవ్వాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు, పురాతన వృక్షాలను తొలగించేందుకు కుట్ర జరుగుతోందని, పర్యావరణ విధ్వంసానికి కూటమి ప్రభుత్వం పాల్పడుతోందని తీవ్రంగా విమర్శించారు. ప్రజా ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వం, వాటినే రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తోందని ఎస్వీ మోహన్ రెడ్డి మండిపడ్డారు.

## తాగునీరు వృథా..
# అరికట్టేది ఎవరు..?



**హాలహర్వి, మే 06, ప్రభాతవార్త;** బాపురం రిజర్వాయర్ నుంచి దాదాపు 26 గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుంది. అయితే ఆలూరుకు సరఫరా అయ్యే తాగునీటి పైపులైన్ హాలహర్విసమీపంలోని పెద్ద వంక వద్ద పగిలిపోయింది. దీంతో భారీగా తాగునీరు వృథా అవుతున్నాయి. దీంతో ఆలూరు, కురువల్లి, అగ్రహారం తదితర గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైపులైన్ పగిలిపోయి నీరు వృథాగా పోతున్నా పట్టించుకునే నాథుడేలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు చేసి తాగునీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## తెలుగు దేశం పార్టి కార్యాలయానికి భూమి పూజ



**నంద్యాల, మే6, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని మార్కెట్‌యార్డు నందు తెలుగు దేశం పార్టి కార్యాలయం నిర్మాణము చేపట్టెందుకు భూమి పూజ అట్ట హాసముగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు బిసి జనార్ధనరెడ్డి యనండి ఫరూక్, జిల్లా ప్రదాన కార్యదర్శి యన్‌యండి పిరోజ్ ఎంయల్‌ఎలు రాజశేఖ్‌రెడ్డి జయసూర్య, యంపి బైరెడ్డి శబరి, దర్మవరపు సుబ్బారెడ్డి ఎవి సుబ్బారెడ్డి తులశిరెడ్డి తదితరుల పాల్గొన్నారు. ఈసందర్బముగా మంత్రులు మాట్లాడుతూ శాశ్వత కార్యాలయంతో పార్టికి బలం వస్తుందని గతంలో పార్టి కార్యాలయంలేక కొన్ని ఇబ్బందులు పడ్డామన్నారు. కార్యాలయం లేని లోటు ఇక నుండి ఉందని చెప్పారు. త్వరలో నిర్మాణము పూర్తి చేసుకుని ఇక్కడి నుండడే అన్ని కార్యక్రమాలు చేపట్టుతామని చెప్పారు.

## మద్దికెరలో ఒక రైలు రద్దు... మరో నూతన రైలు ప్రారంభం

**మద్దికెర, మే 06, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెర నుంచి ప్రతిరోజూ గుంతకల్ నుంచి కాచిగూడకు బయలుదేరే 57411 రైలు నేటి నుంచి ఈనెల 11వ తేదీ వరకు తాత్కాలికంగా రద్దు చేశారు. అలాగే ఈనెల 13వ తేదీ నుంచి 57407 రైలు నూతన సర్వీసును మార్కాపురం రోడ్డు నుంచి గుంతకల్ వరకు ప్రారంభమవుతుందని రైల్వే స్టేషన్ మేనేజర్ పరమేష్‌రెడ్డి, శ్రీధర్ బుధవారం తెలిపారు.




# మీ రక్షణ - మా బాధ్యత" అంటూ పోలీసు శాఖ




**మహిళా నేరాల పై అవగాహన కార్యక్రమం**

**ఆదోని క్రైమ్, మే 06 ప్రభాత వార్త:** మహిళల రక్షణే పోలీసుల ప్రథమ ప్రాధాన్యత అని అధికారులు స్పష్టం చేశారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడం, చట్టపరమైన హక్కులపై అవగాహన పెంచడం లక్ష్యంగా ఆదోని 1వ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం "మహిళా నేరాలపై అవగాహన కార్యక్రమం" ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్రీ టౌన్ సీఐ రామలింగయ్య, రజక రాష్ట్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి సావిత్రి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులు, అన్యాయాలపై మౌనం వీడి ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "మీ రక్షణ – మా బాధ్యత" అంటూ పోలీసు శాఖ తరఫున భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నిపుణులు, అధికారులు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలకు అందుబాటులో ఉన్న ప్రత్యేక చట్టాలు, హక్కులపై న్యాయవాదులు వివరించారు. కుటుంబ వ్యవస్థలో మహిళలపై జరిగే హింసను ఎలా అడ్డుకోవాలో సూచనలు ఇచ్చారు. ఆన్‌లైన్ వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని భద్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా స్పందించి వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా అత్యవసర సహాయ నంబర్లుగా 112, 181, 1098, 1930లను ప్రచారం చేశారు. మహిళలకు పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. "ప్రతి మహిళ సురక్షితంగా, గౌరవంగా జీవించే సమాజ నిర్మాణం అందరి బాధ్యత" అని అతిథులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, మెప్మా అధికారులు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలకు గ్రామాల్లోనే పరిష్కారం


**: జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం ప్రారంభం**
**: ఒక నెల - ఒక గ్రామం - నాలుగు పర్యటనలు**

**గ్రామాలను రెవెన్యూ ఫిర్యాదుల రహిత గ్రామాల్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక నెల - ఒక గ్రామం - నాలుగు పర్యటనలు" కార్యక్రమాన్ని జిల్లాలో రేపటి గురువారం నుంచే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో భూసమస్యలకు వేగవంతంగా, నాణ్యమైన పరిష్కారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రతి నెల నాలుగు గురువారాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.**

**కర్నూలు, మే 06, ప్రభాతవార్త :** సర్వే పూర్తయిన గ్రామాలు లేదా భూ సమస్యలు అధికంగా ఉన్న గ్రామాలను ప్రాధాన్యంగా ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీవోతో పాటు పంచాయతీరాజ్, హౌసింగ్, జల వనరులు, గ్రామీణ నీటి సరఫరా, ఎండోమెంట్స్, అటవీ శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మొదటి గురువారం ప్రజల నుంచి వినతులు స్వీకరించడం, ప్రభుత్వ భూముల పరిశీలన, ఫిర్యాదుల విచారణ, నోటీసుల జారీ వంటి ప్రక్రియలు చేపట్టనున్నారు. రెండవ గురువారం తొలి విడతలో వచ్చిన అర్జీల పరిష్కారంతో పాటు కొత్త వినతులు స్వీకరిస్తారు. మూడవ గురువారం గత రెండు వారాల్లో స్వీకరించిన వినతుల పరిష్కార స్థితి, విచారణలు, ఉత్తర్వులపై ప్రజలకు సమాచారం అందిస్తారు. నాలుగవ గురువారం గ్రామ సభ నిర్వహించి గత మూడు వారాల్లో పరిష్కరించిన సమస్యలపై సమగ్ర వివరాలు వెల్లడిస్తారు. భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# రైతులతో కలిసి.. పంటల పరిశీలన

**– గిట్టుబాటు ధరలపై కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విమర్శలు**



**బనగానపల్లె, మే 6 ప్రభాతవార్త:** మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామ శివారులో రైతులతో కలిసి మొక్కజొన్న, వరి పంటలను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరిశీలించారు. ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. అలాగే రైతులకు పంట సబ్సిడీ, పంట నష్ట పరిహారం అందించడంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం రైతులకు వాస్తవంగా ఏమి చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. గిట్టుబాటు ధర కోసం రూ. 3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానిదేనని తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గంలో కోట్లాది రూపాయల పంట నష్టం పరిహారం అందించినట్లు చెప్పారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుంచి నేరుగా పంట కొనుగోలు చేయడం, ఎరువులు సరఫరా చేయడం వంటి చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రైతులు ఎరువుల కోసం రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఇక గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, రైతు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు మరణించినప్పుడు ఆ కుటుంబాన్ని ఆదుకోలేని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, అంబటి రవి రెడ్డి, వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శులు అందె శ్రీనివాస రెడ్డి, మనోహర్ రెడ్డి, కర్రెద్దుల వెంకట సుబ్బారెడ్డి, రాఘవ రెడ్డి, సూర కిషోర్ కుమార్, జి.టి. వెంకటరామిరెడ్డి, ఎంపిటిసి వెంకట సుబ్బయ్య, మాజీ వార్డు సభ్యుడు సూరి, సెగె కృష్ణారెడ్డి, గోధుల రామసుబ్బారెడ్డి, పోలూరు కృష్ణా, తమ్మడపల్లె సుబ్బారెడ్డి, తమ్మడపల్లె మధు యాదవ్, హాజీ హుస్సేన్, అబ్బాస్ హుస్సేన్, రైతులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# ఐస్ క్రీములు అమ్మిన నువ్వు..? ప్యాలెస్ లు ఎలా కట్టించావ్..!?


**: వైకాపా రాష్ట్ర అంగన్వాడి కార్యదర్శి శ్రీలక్ష్మీ..**



**ఆదోని మే 06 ప్రభాతవార్త ప్రతినిధి:** ఒకప్పుడు ఐస్ క్రీములు అమ్మిన నువ్వు. ఇప్పుడు పాలస్ లు ఎలా కట్టావో చెప్పాలంటూ తెదేపా నాయకులు ఉమ్మి సలీం ను ప్రశ్నించిన వైకాపా రాష్ట్ర అంగన్వాడి కార్యదర్శి శ్రీలక్ష్మీ. ఈ మేరకు బుధవారం స్థానిక వైకాపా కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి , వారి వంశం పుట్టుకతోనే భూస్వామలనీ జిల్లా మొత్తం కొడైకుస్తుంది. అటువంటి వారిని ఇంత ఆస్తి ఎలా వచ్చిందని అడగడం సలీం అమాయకత్వ మన్నారు. చరిత్రలు తెలుసుకోకుండా చెత్త రాజకీయాలు చేసే పనులు మానుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడకముందు గోనెగండ్ల మండలం లో హాజీరా కోసం అంత పరితపించిన నువ్వు రెండేళ్లుగా ఆ పాప కుటుంబ సభ్యులకు ఏం న్యాయం చేశావన్నారు. ఈ మధ్య కాలంలో మేము ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళితే ,మీ కూటమి నాయకులు రెండేళ్లుగా కూటమిలో ఉన్నవారు ఒక్కరు కూడా న్యాయం చేయడానికి వెళ్లలేదని అన్నారు. యువగళం పాదయాత్రలో నారాలోకేష్ నీ పిలిచేకెళ్ళి రాజకీయం చేశారు ,మరి ఇప్పుడు మీ ప్రభుత్వంలో మంత్రి నారా లోకేష్ దెగ్గరకు ఎందుకు తీసుకెళ్లలేక పోతున్నారన్నరు .మా నాయకుడిని అలీబాబా నలభై దొంగలు అని అంటున్నావు. అలీబాబా గొప్పతనం తెలుసా నీకు అసలన్నారు. పెద్దోడిని కొట్టి , పేదోడుకి పంచిపెట్టడమే అలీ బాబా 40 సైనికుల పని అని చరిత్ర చెపుతుందన్నారు . ఇకనైనా మా నాయకుడి గురించి వాగడం మానేసి కూటమి ప్రభుత్వం భాజపా ఎమ్మెల్యే పార్థసారథి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ఆదోని ప్రజల రుణం తీర్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జులేకభి ,వైకాపా నాయకురాలు అన్నపూర్ణ పాల్గొన్నారు .

## తెరుచుకోని అంగన్వాడీ కేంద్రం ఆశ్చర్యపోయిన సిడిపిఓ

**పత్తికొండ, మే 6, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో అంగన్వాడీ కేంద్రం తెరుచుకోక పోవడంతో ఆశ్చర్యపోయిన సి.డి.పి.ఓ. బుధవారం ఉదయం ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు సి.డి.పి.ఓ. లలిత అంగన్వాడీ కేంద్రాలను అకస్మిక తనిఖీలు చేశారు. సమయం 9 గంటలైన 8వ అంగన్వాడీ కేంద్రం తెరుచుకోక పోవడంపై అమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించని కేంద్రాల నిర్వాహాకులకు మెమోలు జారీ చేస్తానని ఆమె తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భవతులకు, బాలింతలకు సక్రమంగ పౌష్టికాహారం అంధించాలని, సమయపాలన పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని, ఎవరు విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సిడిపిఓ హెచ్చరించారు.



# బుడగజంగం హాస్టల్ ను రెసిడెన్సియల్ హాస్టల్‌గా మార్చండి

**: ఎం.పి.కివినతి**




**నంద్యాల హాస్పటల్, మే 6, ప్రభాతవార్త:** పట్టణంలోని వైయస్సార్ నగర్‌లోని నేతాజీ సుబాష్ చంద్రబోస్ అవాసియా విద్యాలయ బుడగ జంగాల హాస్టల్ ను రెసిడెన్సియల్ హాస్టల్ గా మార్చాలని బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.మనోహర్ కోరారు. బుధవారం నేతాజీ సుబాష్ చంద్రబోస్ అవాసియా విద్యాలయం విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించినందుకు నంద్యాల ఎం.పి. బైరెడ్డి శబరి, డీఈవో జనార్ధన్‌రెడ్డి, సర్వ శిక్ష ప్రాజెక్టు ఆఫీసర్ నిత్యానందరాజు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బుడగ జంగం నాయకులు బేడ బుడగ జంగం సంచార కులానికి చెందిన విద్యార్థులు భిక్షాటనతో చదవుకు దూరంగా ఉంటున్న వారికి బుడగ జంగాల అర్బన్ హాస్టల్ వలన 150 మందికి చదువులకు వెలుగు నింపుతుందని కానీ ఈ హాస్టల్‌ను రెసిడెన్సియల్ హాస్టల్‌గా, ప్రభుత్వ భూమి కేటాయించాలి, ప్రస్తుతం ఉన్న హాస్టల్ నందు మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని, అలాగే బుడగ జంగం విద్యార్థులకు కులధృవీకరణ జారీ చేయాలనికోరారు. అనంతరం ఎం.పి మాట్లాడుతు మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతానని, మినరల్ వాటర్ ప్లాంట్‌కు ఎస్టీమేషన్ వేయాలని, ఇక్కడి విద్యార్థులు మంచిగా చదివి ఉన్నస్థాయికి చేరుకోవాలని ఎం.పి.తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ నిర్వాహకులు గడ్డం సుబ్బరాయుడు, రాజేశ్వరి, 38వ వార్డు ఇన్‌చార్జ్ బుగ్గ రాముడు, సిరిసాల జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# కామాంధుడికి అరగుండు.. చెప్పుల దండ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆ సమయంలో అతను చనిపోయి ఉంటే ఎవరు జవాబు దారి అనే ప్రశ్న కూడా వినిపిస్తుంది. అంతేగాక అతనిని గ్రామంలో అలా తిప్పడం చాలా తీవ్రమైన శిక్షగా చెబుతున్నారు. అలాంటి శిక్ష వేయడం వలన తిరిగి ఆ గ్రామంలో కనిపించే పరిస్థితులు లేవు. అంతేగాక విషయం బంధువులకు అందరికీ తెలిసిపోతే.. అతను ఎవరి దగ్గర తల ఎత్తుకొని తిరిగే పరిస్థితులు లేవు. అదేవిధంగా అతని కుటుంబ సభ్యులు కూడా తీవ్ర అవమానంగా భావిస్తూ ఆవేదన పడుతున్నారు. ఈ వ్యవహారంలో వారు ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే ఎవరు బాధ్యత వహించాలని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా ఆ యువకుడు చేసిన పని తప్పేనని, అయితే అతనిని పోలీసులకు పట్టించకుండా, గ్రామంలో శిక్షించడం సరికాదనే వాదన వినిపిస్తోంది. ఈ విషయంలో పోలీసులు తమకు ఎలాంటి సమాచారం లేదని చెబుతుండడం గమనార్హం. కాగా కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఇలా వెనుకబడిన గ్రామాలు చాలానే ఉన్నాయి. ఆయా గ్రామాల్లో చట్టం ఉంది.. ప్రభుత్వం ఉంది అనే విషయాల పట్ల పెద్దగా స్పందించరు. ఎవరికి వారే శిక్షలు విధిస్తుంటారు. ఈ విషయాల పట్ల ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల్లో చట్టం, ప్రభుత్వం పట్ల నమ్మకం కలిగించాల్సిన అవసరం ఉంది.

# 6 నుంచి 12 వరకు టీబీ ముక్త్ భారత్ అభియాన్-2.0 కార్యక్రమం



**గడివేముల, మే 06, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 6వ తేదీ నుంచి 12వ తేదీ వరకు టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2.0 కార్యక్రమం జరుగుతుందని డాక్టర్ జబీన్ తెలిపారు. బుధవారం ఆమె స్థానిక కార్యాలయంలో మాట్లాడారు. ఈనెల 6వ తేదీన గడివేములలో, 7న బూజునూరులో, 8న బిలకల గూడూరు, 11న దుర్వేశి, 12న గోరుకల్లు గ్రామంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ ఐదు గ్రామాల్లో ఎక్కువ హైరిస్క్ గ్రామాలుగా గుర్తించడం జరిగిందన్నారు. కావునా పాత టీబీ కేసులు, వారితో కాంటాక్ట్ ఉన్న వారికి షుగర్, స్మోకింగ్, ఆల్కహాల్ తీసుకునే వారికి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా ఉచితంగా ఎక్స్‌రే, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్‌ఎంలు, సీహెచ్‌ఓలు, ఎస్‌టీఎల్‌ఎస్ రేణుకాదేవి పాల్గొన్నారు.

# నేడు మంచాలకట్టలో గ్రామసభ

**గడివేముల, మే 06, ప్రభాతవార్త;** ఒక నెల-ఒక గ్రామం ఫోర్ విజిట్స్‌లో భాగంగా గురువారం మంచాలకట్ట గ్రామంలో గ్రామసభ నిర్వహించి భూ సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని తహసీల్దార్ వెంకటరమణ బుధవారం తెలిపారు. సదరు అర్జీలపై విచారణ చేసి నాలుగవ గురువారంలోగా సదరు సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# గెలుపొందిన వృషభాలకు బహుమతులు పంపిణి చేసిన మూలే రామేశ్వర్‌రెడ్డి



**కొలిమిగుండ్ల, మే 6, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శ్రీలక్ష్మీనరసింహాస్వామి తిరునాల సందర్భంగా బుధవారం జూనియర్ వృషబాలకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. జమ్ములమడుగు గ్రామానికి చెందిన మారంరెడ్డి మహేశ్వర్‌రెడ్డి వృషబాలు 4.095 అడుగులు లాగి మొదటి బహుమతి రూ.60 వేలు, మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. రెండవ బహుమతి తెలంగాణకు చెందిన బుద్దారెడ్డి గ్రామానికి చెంది చిన్నశివన్న వృషభాలు 3,313.5 అంగులాలు లాగి ఎద్దుల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. మూడవ బహుమతి జమ్ములమడుగుకు మారంరెడ్డి మహేశ్వర్‌రెడ్డి వృషభాలు రూ.40 వేలు నరసంహుడు చేతులమీదుగా అందుకున్నారు. 4వ బహుమతి కడప జిల్లా చెన్నూరుకు చెందిన సాయికుమార్ వృషభాలు 3,010 అడుగులు లాగి రూ.30 వేలు బొడ్డుస్వామి చెతులమీదుగా అందుకున్నారు. 5వ బహుమతి మార్కాపురం జిల్లా అకవీడు గ్రామానికి చెందిన విజయలక్ష్మీ వృషభాలకు బిజ్జం భాస్కర్‌రెడ్డి చేతులమీదుగా రూ.20 వేలు అందుకున్నారు. 6వ బహుమతి పలాస వినితారెడ్డి వృషభాలకు చెన్నారెడ్డి డీలర్ చేతులమీదుగా రూ.15 వేలు అందుకున్నారు. 7వ బహుమతి ఆకుమల్ల గ్రామానికి చెందిన నాగజ్యోతి వృషభాలకు తలారి శ్రీనివాసులు చేతులమీదుగా రూ10 వేలు అందజేశారు. 8వ బహుమతి పెద్దకొట్టాల గ్రామానికి చెందిన పోరెడ్డి జనార్ధన్‌రెడ్డి వృషభాలకు బాలకొండి శ్రీనివాసులు చేతులమీదుగా రూ.8 వేలు అందజేశారు. జూనియర్ క్యాటగిరి వృషభాల పోటీలను చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో జనాలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకుడు విఆర్ లక్ష్మీరెడ్డి, గొంగటి ఉశేన్‌రెడ్డి, కృష్ణ రంగారెడ్డి, జి నాగేశ్వర్‌రెడ్డి, జి రామచంద్రారెడ్డి, తదితర గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



**కర్నూలు విద్య, మే 6, ప్రభాతవార్త:** బడిఈడు పిల్లలను బడిలో తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని ఐదు సంవత్సరాలు పూర్తిచేసిన ప్రతి బాలబాలికలు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ సుధాకర్ అన్నారు. బుధవారం సీ క్యాంపు పరిధిలోని ప్రైమరీ పాఠశాల పరిధిలో గల రామ్‌నగర్, రైతుబజార్ ప్రాంతాల్లో బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఈకార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా మాట్లాడి పిల్లల చేరికలను ప్రోత్సహించారు. ఈకార్య క్రమంలో మండల విద్యాశాఖాధికారులు చౌడయ్య, రెహమాన్, అకడమిక్ మానిటరింగ్ అఫీసర్ డా.రఫీ, ఐసీడీఎస్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కళాసాదన సేవలు అద్భుతము



**నంద్యాల, మే 6, ప్రభాతవార్తప్రతినిధి :** కళాసాదన పేరుతో 25 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిద్దిన డాక్టరు రవికృష్ణ సేవలు అద్భుతము రాష్ట్ర న్యాయశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. కళాసాదన సంస్కృతికి సంస్త అద్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే కళా సాదన ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరము కర పత్రాలు పోస్టర్లసను రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ తన క్యాంపు కార్యాలయం అవిస్కరించారు. ఈసందర్బముగా మంత్రి మాట్లాడుతూ కళాసాదన సంస్థ గత 25 సంవత్సరాలు విద్యార్తులకు వేసవి కాలంలో ఉచిత లలిత కళలలో శిక్షణ అందిస్తూ వారి ప్రతిబనే వెలికి తీసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని డాక్టరు రవికృష్ణను అబినందించారు అనంతరము రవికృష్ణ మంత్రిశాలువకప్పి సన్మానించారు.

# మహిళలభద్రలక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అవగాహణ సదస్సులు




**నంద్యాల క్రైమ్, మే 6, ప్రభాతవార్త :** మహిళలు చిన్నారుల భద్రత మరియు శక్తి యాప్ ప్రయోజాలపై నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్రృతంగా అవగాహణ కల్పించాలని జిల్లా యస్‌పి అదేశించారని డియస్‌పి చెప్పారు. అన్ని పోలీసు స్టేషన్‌ల పరిదిలో వివిద గ్రామాల్లో మహిళల భద్ర శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాలు సైబర్ క్రూఐమ్ నేరాలు రోడ్డు ప్రమాదాలు బాల్యవివాహాలు కొత్త చట్టాలు మొదలగు వాటిపై సమావేషము ఏర్పాటు చేసి విస్రృంగా అవగాహణ కల్పించడము జరిగిందని చెప్పారు

# చైతన్య జ్యోతి పథకము రెండవ విడత అర్ధిక సహాయం



**నంద్యాలమున్సుపాల్టి, మే 6, ప్రభాతవార్త :** నంద్యాల పట్టణంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్త గోళ్ల రాజేష్ విలేకర్లకు చైతన్య జ్యోతి పేరుతో రెండవ విడత అర్ధిక సహాయం అందించారు. నంద్యాల పారిశ్రామిక వ్తే గోళ్ల రాజేస్ స్థానిక ప్రతికేయులను అర్ధికంగా అందుకునేందుకు రెండవ విడత 184000 అర్ధిక సహాయాన్ని తన వ్యక్తిగత సలమాదారు నూరుబాష చేత బుదవారము అందించారు. మొదటి విడతలో రూ 3వేలు అందించగా రెండవ విడతలో కూడా చెప్పిన మాటప్రకారము ఒకొక్కరికి రూ 3000నగదును బుదవారము అందించారు.

# సీజన్‌కు ముందే ఎరువులు విక్రియిస్తే.. చర్యలు తప్పవు

**- వ్యవసాయ అధికారి సుమతి**

**రుద్రవరం, మే 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎరువులు, రసాయనిక మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి సుమతి అన్నారు. ఈసందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రణవీ ట్రేడర్స్, మాచినేనిపల్లెలోని శ్రీవిజయలక్ష్మీ, శ్రీబిందు ఏజేన్సీస్‌లకు సంబంధించిన యజమానులు రైతులకు పంటలకు సీజన్ మొదలవ్వకముందే ఎరువులు విక్రయిస్తున్నారని మాకు సమాచారం అందడంతో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి విజయశేఖర్ అదేశాల మేరకు ముగ్గురు డీలర్ల యొక్క లైసెన్సును ఈనెల 25-05-2026 తేది వరకు ఎరువుల అమ్మకాలు రద్దుచేయడం జరిగింది. ఈముగ్గురు లైసెన్సు దారులు ఎరువుల అమ్మకాల్లో ఎటువంటి లావాదేవిలు జరపరాదన్నారు. ఏవరైనా ఎరువుల దుకాణాల యజమానులు పంటలు లేని సమయంలో రసాయనిక ఎరువులు విక్రయించినట్లయితే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రాజు, దుకాణాల యజమానులు ఉన్నారు.



# పరిహారం అందిన తరువాతే పనులు మొదలు పెట్టాలి..

**: పవర్ గ్రిడ్ పనులను అడ్డుకున్న రైతులు..**



**ఆలూరు, మే 6, ప్రభాతవార్త :** మండలం లోని మనేకుర్తి గ్రామంలో 200 ఎకరాలలో నిర్మాణం చేపడుతున్న పవర్ గ్రిడ్ పనులను రైతులు బుధవారం అడ్డుకున్నారు. గ్రామంలో సారవంతమైన పంట భూములను అధికారులు, పవర్ గ్రిడ్ అధికారులు నమ్మించి, భయభ్రాంతులకు గురిచేసి రైతుల దగ్గర నుండి తీసుకున్న భూములకు 4నెలలు అవుతున్న పరిహారం అందించకుండా పనులు చేపడుతున్నారని రైతులు పొలాల్లో చేపడుతున్న పనులను అడ్డుకున్నారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ప్రయివేర్ లిమిటడ్ జిఎం శ్రీనివాస్ మూర్తి సంఘటన స్థలానికి చేరుకోగా రైతులు మాతో చేసుకున్న ఒప్పందం ప్రకారం మాకు ఇవ్వవలసిన పరిహారం పూర్తిగా అందించిన తరువాతే పనులు మొదలు పెట్టాలని లేనియెడల అడ్డుకుంటామని ఖరకండిగా చెప్పడంతో చేసేదేమి లేక పనులు ఆపేసి వెళ్లడం జరిగింది. రైతులు చిన్నఆంజనేయ, ప్రకాష్, నాగరాజు, వీరేష్, లక్ష్మి కాంత్, విజయ్, ఆగులూరి, దేవేంద్ర పాల్గొన్నారు.

# స్వచ్ఛ పథం విజయవంతం చేద్దాం..

**: ఏవో రాజేంద్రప్రసాద్**




**చాగలమర్రి రూరల్, మే6, ప్రభాత వార్త :** మండలంలో ప్రతి బుధవారం స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మండల పరిషత్ పరిపాలనాధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం చాగలమర్రి గ్రామం నుంచి సెట్టివీడు గ్రామ రహదారిలో రోడ్డుకు ఇరువైపులా చెత్త కుప్పలను తొలగించడం జరిగింది. రహదారుల పక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగించడం, రహదారులను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉంచడం స్వచ్ఛ పథం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత, భరత్ కుమార్, మహబూబ్ బాషా, స్వర్ణ గ్రామ సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంతో మేత కొరత..



**కౌతాళం, మే 6, ప్రభాతవార్త:** కౌతాళం మండలం మేలిగనూరు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి గోశాలలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో గడ్డివాము పూర్తిగా దగ్ధమై గోశాలలోని గోవులకు మేత కొరత ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, భక్తాదులు వెంటనే స్పందించి గోశాలకు అండగా నిలిచారు. గ్రామ ప్రజలు, భక్తులు కలిసి పెద్ద మొత్తంలో గడ్డివామును సేకరించి గోశాలకు తీసుకువచ్చి సమర్పించారు. గోమాత సేవను మహా పుణ్యకార్యంగా భావించి అందరూ ఐక్యంగా ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమం గ్రామంలో ఐక్యత, సేవాభావానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు భక్తాదులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

# రాయలసీమ ఎత్తిపోతల పథకం చంద్రబాబు మోసం



**ఆలూరు, మే 6, ప్రభాతవార్త :** వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు గత ప్రభుత్వంలో రాయలసీమ జిల్లాల శాశ్వత కరువు నివారణ చర్యల్లో భాగంగా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని శ్రీకారం చుట్టి 80 శాతం పనులు పూర్తి చేయడం జరిగింది చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత మిగిలిన పనులను నిలుపుదల చేసి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాయలసీమ ప్రజల హక్కులను ఆత్మ గౌరవాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాకట్టు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ రాయలసీమ ఎత్తిపోతల పథకం చంద్రబాబు మోసం అనే అంశంపై వైఎస్‌ఆర్సిపి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన సదస్సులో పాల్గొనడం జరిగినది.

# తమిళనాడులో టివికే విజయం పట్ల హార్షం



**ఆళ్లగడ్డ, మే 6, ప్రభాతవార్త:** డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాలతో రాజకీయాల్లో ప్రవేశించి టివికే పార్టీని స్థాపించి అనతికాలంలోనే విజయం సాధించడం పట్ల రాష్ట్ర మాలమహానాడు నాయకులు హార్షం వ్యక్తం చేశారు. అలాగే టీవీకే పార్టీ అధినేత జోసఫ్ విజయ్ ముఖ్యమంత్రి పదవి చేపడుతున్న సందర్భంగా ఆయనకు రాష్ట్ర మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు రాంమోజీ ఇమ్మానియేల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగురోడ్ల కూడలి వద్ద రాష్ట్ర మాలమహానాడు నాయకులు చంద్రశేఖర్, చక్రవర్తి, జేఏసీ కన్వీనర్ బీరువాల బాషా, బీసీ సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య, వివిధ సంఘాల నాయకులు డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మాలమహానాడు నాయకులు, మండల, జిల్లా, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయి..

**– యువ నాయకులు రాజేంద్రగౌడ్, భువనేష్‌గౌడ్..**



**హొళగుంద, మే 06, ప్రభాతవార్త;** క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయని టీడీపీ యువ నాయకులు రాజేంద్రగౌడ్, భువనేష్‌గౌడ్ పేర్కొన్నారు. మండలకేంద్రమైన హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా మైదానంలో బుధవారం దివంగత ఇ.అనసూయమ్మ జ్ఞాపకార్థం, ఈబీజీ గోవింద్‌గౌడ్ అండ్ సన్స్ వారి ఆధ్వరయంలో ఇ.అనసూయమ్మ మెమోరియల్ మెగా టెన్నిస్‌బల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె తనయులు, టీడీపీ యువ నాయకులు ఈ.రాజేంద్రగౌడ్, భువనేష్‌గౌడ్, టీడీపీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ నాయకులు రాజేంద్రగౌడ్ రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌కు యువ నాయకులు రాజేంద్రగౌడ్ టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ నాయకులు రాజేంద్రగౌడ్ మాట్లాడుతూ తన తల్లి అనసూయమ్మ జ్ఞాపకార్థంగా, తండ్రి టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవింద్‌గౌడ్ సహాయ సహకారాలతో క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సమించే సంకల్పంతో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో మొదటి విజేతగా నిలిచిన జట్టుకు రూ.50 వేల నగదు, రెండో విజేతగా నిలిచిన జట్టుకు రూ.30 వేల నగదు బహుమతిగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవింద్‌గౌడ్ చేతులమీదుగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా పోటీలను నిర్వహించేందుకు ఆర్గనైజర్లుగా బాగోడి శ్రీనివాసులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మల్లికార్జున, హెచ్.మల్లయ్య, సిద్ధార్థ, మోయిన్, షాలిఅమాన్, మహమ్మద్‌గౌస్ తదితరులు ఉంటారని తెలిపారు. టోర్నమెంట్ ఆర్గనైజర్లు యువ నాయకులు రాజేంద్రగౌడ్‌కు శాలువా వేసి పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం కబీర్‌సాబ్, టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరన్నగౌడ్, జనసేన మండల కన్వీనర్ అశోక్, టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు మోయిన్, ఎస్ఎంసీ చైర్మన్ ద్వారకానాథ్, యువ నాయకులు ల్యాబ్‌గిరి, మండల తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్, సీనియర్ నాయకులు రామంజిని, పంచగుండిగ వెంకటేష్, రారావి సిద్ధు, మల్లయ్య, టీడీపీ నాయకులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీడీపీ నూతన కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ




**హొళగుంద, మే 06, ప్రభాతవార్త;** జిల్లా టీడీపీ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. బుధవారం కర్నూలు జిల్లా టీడీపీ నూతన పార్టీ కార్యాలయ నిర్మాణానికి జిల్లా ఇన్‌చార్జి ఆది కృష్ణమ్మ అధ్యక్షతన భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా ఈ నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ వేడుకకు జిల్లా స్థాయి కీలక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్‌సుభాన్, మండల కన్వీనర్ తిప్పయ్య, ముఖ్య నాయకులు వలిబాషా, బషీర్, సలీం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీ కార్యకలాపాలకు ఈ నూతన కార్యాలయం ప్రధాన వేదికగా నిలుస్తుందన్నారు. కార్యకర్తలకు ఇది ఒక భరోసా అని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో సందడితో భూమిపూజ జరిగిన ప్రాంతమంతా పసుపుమయమై పండగ వాతావరణాన్ని తలపించింది.

# విద్యార్థులు పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందిచుకోవాలి

**– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**



**పగిడ్యాల, మే 6, ప్రభాతవార్త :** విద్యార్థులు పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన శిభిరము నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయం వచ్చి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పొందించుకోవాలన్నారు. గ్రంథాలయ వచ్చి ఎక్కువ పుస్తకాలు కావాలంటే వచ్చి చదువుకోవచ్చన్నారు." హితోపదేశ కథలు " కథలలో " మిత్రలాభం " కథను విద్యార్థులచేత చదివించి దానిభావమును గ్రంథాలయ అధికారిణి వివరించారు. విద్యార్థులు చెస్, క్యారమ్స్, క్రికెట్ మొదలైన ఆటలు అడుకున్నారు. విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ బిస్కెట్స్, చాక్‌లెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శపాఠశాల, ఇంగ్లీషుమీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులు తమ హక్కుల కోసం ఉద్యమించాలి - ఎఐటియుసి



**పగిడ్యాల, మే 6, ప్రభాతవార్త :** అసంఘటిత కార్మికులు తమ హక్కుల కోసం ఉద్యమించాలనీ ఏఐటియుసి నాయకులు అబ్దుల్ రహిమాన్ అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో బుధవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో బస్టాండులో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను అవిష్కరించారు. భవన నిర్మాణ కార్మికులు ఐక్యమత్యంతో తమ హక్కులను సాధించుకోవాలన్నారు. మేడే సందర్భంగా కార్మికులందరు ప్రతినభూనాలనీ ఫిలుపు నిచ్చారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేది మేమీలేదనీ నినాధాలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌండు చాంద్‌భాష, గౌండ అమీద్‌భాష, గౌండ సబ్బీర్‌ఖాన్, నరసింహులు భగవంతుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి జిల్లాస్థాయిలో 54వ ర్యాంకు

**మద్దికెర, మే 06, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరకు చెందిన విద్యార్థిని ఐదో తరగతి ప్రవేశం కొరకు మహాత్మా జ్యోతీభాయి పూలే ఆంధ్రప్రదేశ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్సిట్యూట్ సొసైటీ నిర్వహించిన ఎంట్రాన్స్ పరీక్షలో జిల్లా స్థాయిలో వందకు 84 మార్కులతో 54వ ర్యాంకు సాధించింది. అలాగే మంగళ విశ్వజిత్ 234 ర్యాంకు సాధించాడు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థికి 54వ ర్యాంకు రావడంతో గ్రామంలోని ప్రజలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# రేషన్ బియ్యం పంపిణలో అవకతవకలపై విచారణ చేపట్టాలి

**– మాజీ ఉప సర్పంచ్ డి.సూర్యరాజు**



**ఆదోనిలీగల్, మే 06, ప్రభాతవార్త;** మండలంలోని పెద్దతుంబలం గ్రామంలో ప్రభుత్వం ద్వారా అందించే చౌక రేషన్ బియ్యం పంపిణీపై గ్రామంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. గ్రామంలో 42, 49, 50, 51, 52 నంబర్‌లకు చెందిన రేషన్ డీలర్ల దుకాణాల్లో లబ్ధిదారులకు బియ్యం సక్రమంగా అందడంలేదని మాజీ ఉప సర్పంచ్ డి. సూర్యరాజు ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సుమారు 300 మంది లబ్ధిదారుల బియ్యం పొందకుండా మిగిలి ఉన్నాయన్నారు. గ్రామంలో సుమారుగా 50 క్వింటాళ్ల వరకు బియ్యం సమస్య ఉందని, ఈ సమస్య దాదాపుగా పది నెలలైనా ఈ సమస్య ఇలాగే ఉందన్నారు. లబ్ధిదారులకు బియ్యం అందక ఇబ్బందులు తప్పడం లేదన్నారు. కార్డుదారులకు బియ్యం ఎందుకు వేయడంలేదని ప్రశ్నిస్తే డీలర్లు నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో తహసీల్దార్ కార్యాలయం ముందు రేషన్‌కార్డు లబ్ధిదారులతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

# జొన్నల కొనుగోలు రవాణా సమస్యలను పరిష్కరిస్తాం

**– సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అశ్వర్థ నారాయణనాయక్**



**గడివేముల, మే 06, ప్రభాతవార్త;** జొన్నల కొనుగోలు రవాణా సమస్యలను పరిష్కరిస్తామని సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అశ్వర్థ నారాయణనాయక్ తెలిపారు. బుధవారం మండలకేంద్రమైన గడివేములలో జొన్న కొనుగోలు రవాణా సమస్యలపై రైతులతో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అశ్వర్థ నారాయణనాయక్, మార్క్‌ఫెడ్ సిబ్బంది చర్చించారు. జొన్నల కొనుగోలు రవాణా సమస్యలను రెండు రోజుల్లోపు పరిష్కరిస్తామని సివిల్ సప్లై డీఎం హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ సిబ్బంది జొన్నల కొనుగోలు రిజిస్ట్రేషన్స్ ఇదివరకే పూర్తి చేయడం జరిగిందన్నారు. జొన్నల కొనుగోలును మార్క్‌ఫెడ్ సిబ్బంది చేస్తారు కావునా జొన్న కొనుగోలులో ఏవైనా సమస్యలు ఉంటే మార్క్‌ఫెడ్ ప్లాంట్ మేనేజర్ అనూష, మార్ క్‌ఫెడ్ సిబ్బందిని సంప్రదించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ పవన్‌కుమార్, టీడీపీ మండల కన్వీనర్ దిలీప్‌కుమార్‌రెడ్డి, నాయకులు, రైతులు, సివిల్ సప్లై సిబ్బంది, మార్క్‌ఫెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ఐదేళ్లు నిండి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి - ఎంఈఓ



**పగిడ్యాల, మే 6, ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాలలో ఐదేళ్లు నిండిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనీ మండల విద్యాశాఖాధికారి -2, యర్రం మురళీమోహన్‌రెడ్డి సూచించారు. " బడి పిలుస్తోంది " కార్యక్రమంలో భాగంగా బుధవారం పగిడ్యాలలోని 7 అంగన్వాడీ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న విద్యార్థులు ఐదేళ్లు నిండిన వారిని తప్పనిరిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న విద్యార్థుల వివరాలను సేకరించారు. వీరందరినీ ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలనీ అంగన్వాడీ కార్యకర్తలను మండల విద్యాశాఖాధికారి -2, యర్రం మురళీమోహన్‌రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సి నాగమధునాయుడు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగణనను సకాలంలో పూర్తిచేయాలి



**కొత్తపల్లి, మే 6, ప్రభాతవార్త:** జనగణనను అధికారులు, ఎను మరేటర్లు సమన్వయంతో పనిచేసి సకాలంలో పూర్తిచేయాలని తహశీల్దార్ ఉమా రాణి సూచించారు. ఆమె బుధవారం మండల కేంద్రం కొత్తపల్లి తహశీల్దార్ కార్యాలయం నందు అధికారులు, ఎను మరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డిజిటల్ పద్ధతిలో జనగణన ప్రక్రియను పారదర్శకంగా పూర్తిచేయాలన్నారు. 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాలని తెలిపారు. మొదటి దశలో నివాసగృహాలతో పాటు అన్నిరకాల భవనాలు, కుటుంబాల వివరాలు, రెండవ దశలో వ్యక్తిగత వివరాల సేకరణ చేయాలన్నారు. అధికారులు, ఎను మరేటర్లు సమన్వయంతో పనిచేసి నిర్ణిత సమయం మే 31లోపు పూర్తిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడివో మేరి, డిప్యూటి తహశీల్దార్‌లు పెద్దన్న, ఆరుణలు, డిప్యూటి ఎంపీడివో సుబ్బారావు, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# మైనార్టీ స్మశానవాటికకు నూతన బోరు



**పాములపాడు, మే 6, ప్రభాతవార్త:** పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామంలోని మైనార్టీల స్మశానవాటికలో తాగునీరు, వివిధ సౌకర్యాల కోసం జడ్పీటీసీ జ్యోతి రామలింగేశ్వర్‌రెడ్డి జడ్పీ నిధులతో నూతన బోరును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మైనార్టీ స్మశానవాటికలో కూడ బోరు వేయించడం జరిగిందని ఈ బోరును అన్నివిధాలుగా ఉపయోగించుకోవాలని మైనార్టీలకు తెలిపారు. మైనార్టీలు జడ్పీటిసికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర ్పంచ్ వరప్రసాద్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటిసి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాంకో ఆధ్వర్యంలో అన్నదానం

**కొలిమిగుండ్ల, మే 6, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామం వద్ద ఉన్న రాంకో సిమెంట్ యాజమాన్యం వారు శ్రీలక్ష్మీనరసింహాస్వామి తిరునాల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జూనియర్ క్యాటగిరి ఎడ్ల పందెములను చూడడానికి వచ్చిన ప్రేక్షకులకు, రైతులకు, ప్రజలకు, అన్నదాన కార్యక్రమం రాంకో అధికారులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 5,6,7 మూడు రోజుల పాటు అన్నదాన కార ్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాంకో అధికారులు తెలిపారు. అన్నదానాల కన్నా అన్నదానం గొప్పదని పలువుర భావిస్తున్నారు. ఈకార్యక్రమంలో రాంకో అధికారులు జనరల్ మేనేజర్ రవికుమార్, రాంకో హెడ్ విజయరాజు తదితరులు పాల్గొన్నారు.



# నీటి కోసం గ్రామస్తులు కలిసి కట్టుగా..



**: అదర్శంగా నిలిచిన మల్యాల**
**: పూడీకతీతతో పునర్జీవం పొందిన కృష్ణయ్యకుంట**
**నంద్యాల మే 6,ప్రభాతవార్తప్రతినిధి :**

నంద్యాల నందికోట్కూరు మండలంలోని మల్యాల గ్రామంల నీటి కోసం గ్రామపస్తులంతా కలిసి కట్టుగా నిలవడముతో గ్రామంలోజలదార జలహారతికి అదర్శంగా నిలిచింది. అయితే చిన్న గ్రామమైన నిలిచి కోసంపెద్దసందేహాన్ని ఇచ్చింది.గ్రామంలో కృష్ణయ్య కుంట దాదాపు ఒకఎకర విస్తీర్ణంలో ఉన్న ఈ నీటి వనరులు సంవత్సరాలుగా గ్రామ ప్రజలకు ముఖ్యంగా పశువులకు జీవనాదారంగా నిలిచింది,.రోజు 500నుంచి 600 పశువులు ఈ కుంటలోని నీటితో దాహార్తి తీర్చుకుంటు వచ్చాయి. వేసవిలో నీటి కొరత ఎక్కువయ్యే సమయంలో కూడా ఈకుంట గ్రామానికి అదారముగా నిలిచేది.అసవరమైనప్పుడు గ్రామస్తులు కూడా ఇక్కడ నుండే నీటిని వినియోగించేవారు. అయితే గత రెండు సంవత్సరాలుగా పూడిక తీయక పోవడముతో కుంటలో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయింది.ఈపరిస్థితి మరింత దిగజారుతూ కుంటపూర్తిగా ఎండి పోవడానికి చేరువైంది. గ్రామంలో నీటి సమస్య మళ్లీ తలెత్తె సూచనలు కనిపించాయి ఈవిషయంపై సమాచారము తెలుసుకున్న కలెక్టరు రాజకుమారి తక్షణమే స్పందించి సంబందిత అదికారులకు స్పష్టమైన అదేశాలు జారీ చేవారు.గ్రామ ప్రజలకు పశువులకు ఉపయోగపడే ఈ కృష్ణయ్య కుంటను పునరద్దరించడము అత్యవసరమని గుర్తించిన అమె మహాత్మగాంధిజీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం కింద పనులను వెంటనే ప్రారంబించాలని సూచించారు. జిల్లా కలెక్టరు అదేశాల మేరకు అదికారులు ప్రణాళికబద్దంగా చర్యలు తీసుకుని కుంటలో పూడిక తీత పనులను యుద్ద ప్రాతిపదికను ప్రారంబించారు.గత రెండు వారాలుగా మట్టి బుట్టలతో మోస్తూ చెమతోడ్చుతూ పని చేస్తున్న గ్రామస్తులఉత్సాహము చూస్తే ఇది కేవలం పనికాదు తమ భవిషత్తు కోసం చేస్తున్న జలయజ్ఞంలా అనిస్తుందని కూలీలు అంటున్నారు. ప్రతి రోజూసుమారు 100 నుంచి 120 మంది వరకు శ్రామికులు పనులకు హాజరై ఎంతో నిబద్దతతో కృషి చేస్తున్నారు. జిల్లా కలెక్టరు మార్గదర్శకత్వంలో సాగుతున్న ఈకార్యక్రమంగ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిస్కారముంగా నిలుస్తుదనే అశాబావము వ్యక్తం అవుతుంది.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**– కృషా ్ణరావుపేటలో సీసీ రోడ్డుకు భూమిపూజ**
**పాములపాడు, మే 6, ప్రభాతవార్తః**

గ్రామాల అభివృద్ధి చేయడమే టీడీపీ ప్రభుత్వ ధే ్యయమని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం పాముల పాడు మండలం కృష్ణారావు పేట గ్రామంలో జడ్పీటీసీ జ్యోతి రామలింగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యం లో మైనార్టీ కాలనీలో సీసీ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గిత్తా జయసూర్య హాజరయి భూమిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం వచ్చాక గ్రామాలకు రోడ్ల మరమ్మత్తులు, ఇంటర్నల్ రోడ్లు, ప్రతిగ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరిగిందన్నారు. ఈప్రభుత్వంలో గ్రామాల్లో మౌలిక వసతులు రోడ్లు అభివృద్ధి చేయడం జరిగిందని గ్రామాల అభివృదే ్ధ ముఖ్యలక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అనంతరం మైనార్టీలు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, జడ్పీటీసీ జ్యోతి



రామలింగేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వరప్రసాద్‌రావులను సన్మానించారు. మైనార్టీ నాయకులు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణం చేపట్టినప్పుడు ముస్లీం స్మశానవాటిక జాతీయ రహదారిలో పోకుండా అధికారులతో మాటా ్లడి న్యాయం చేసింనందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీ టీసీ జ్యోతి రామలింగేశ్వర్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, సొసైటి చైర్మన్ గోవిందు, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, మధుసూధన్‌రావు, నాయిని కృష్ణయ ్య, రామకృష్ణ, ఆర్ సురేష్, సన్ని, మాజీ సర్పంచ్ వరప్రసాద్‌రావు, బాల మల్లేశ్వర్‌రెడ్డి, శివశంకర్ స్వామి, రఘురాంరెడ్డి, బుద్ధనగర్ రాము, ఆంజనేయులు, వివిధ గ్రామాల నాయకులు, ఎంపీడివో చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మలు పాల్గొన్నారు.

# వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ కార్యక్రమం అమలు

**నంద్యాల మే 6,ప్రభాతవార్తప్రతినిధి :**



ంప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే గుర్తించి వేగవం తము ంగా పరిస్కరించేఎందకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టరు రాజకుమారి చెప్పారు. బుదవారము కలెక్టరు చాంబరు నుండి కాన్ఫరెన్సులో మాట్లాడుతూ ప్రజా రెవున్య సంబందిత సమస్యలను గ్రామ స్థాయిలోనే త్వరితగతిన పరిస్కరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వన్ మంత్ వన్‌విలేజ్ ఫోర్ విజిట్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం కింద ప్రతి గురువారము రోజున ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అదే గ్రామాన్ని నెలలో నాలుగు వరాల పాటు అదికారులు సందర్శించాలని కలెక్టరు సూచించారు. ఈబృందము తహశీలుదారు యంపిడిఓ విఅర్ఓ మండల రెవెన్య ఇస్పెక్టరు మండల సర్వేయరు పంచాయితీ రాజ్‌నవిబాగము ఎఈ సాగు నీటి శాఖ అదికారులు అవసరమైతే అటవీ శాఖ అదికారులు పాల్గొని గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిస్కార చర్యలు చేపట్టాని అదేశించారు.ప్రజలకు తక్షణ సేవలు అందించడము పెండింగు పిర్యాదులను తగ్గించడమయు వివాదరహిత గ్రామాల నిర్మాణం ఈ కార్యక్రమంలో ప్రదాన లక్ష్యాలని కలెక్టరు చెప్పారు. ప్రతి మండలం లో ప్రతి నెల ఒక రెవెన్య గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగ విడతలుగా కార్యక్రమాన్ని అమలు చేయాలని కలెక్టరు చెప్పారు.

# ప్రజలకు అందుబాటులో లేక పోతే శాఖా పరమైన చర్యలు

**– జిల్లా సచివాలయ అధికారి విజయభాస్కర నాయుడు**
**కోడుమూరు,మే 6, ప్రభాతవార్త ః**

సచివాలయాలలో ్ల పనిచేసే ఉద్యోగులంతా ప్రజలకు అందుబాటులో లేక పోతే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా సచివాలయ అధికారి విజయభాస్కరనాయుడు హెచ్చరించారు. బుధవారం ఆయన కోడుమూరు మండల పరిషత్ కార్యాలయంకు వచ్చిన సందర్భంగా ఇక్కడి విలేఖరులతో సచివాలయ అధికారుల పాలన విధానాలపై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల వ్యవస్థలల్లో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిందన్నారు. గ్రామ పంచాయతీలను స్వర్ణ గ్రామాలకు వార్డుల స్థానాలను స్వర్ణ వార్డులుగా మార్పు చేశారన్నారు. జిల్లాల్లో 25 మండలాల్లో ఉండే 672 స్వర్ణ గ్రామాలుగా,461 స్వర్ణ గ్రామ వార్డులుగా మార్పు చెందాయని, అంతే గాక 4 మున్సిపాల్టీలల్లో 211 స్వర్ణ వార్డులుగా ఏర్పాటు అయ్యావన్నారు. ప్రభుత్వ పాలనా విధానాలను తూచ తప్పకుండా ప్రజలకు



అందించాలని సూచించారు. ప్రతి రోజు బయోమెట్రిక్ విధానాలను పాటించాలని, విధుల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా,ప్రజలకు ప్రభుత్వ సేవల విషయంలో ఇబ్బందులు పెట్టినా సహించేది లేదన్నారు. అంతే గాక ప్రభుత్త సేవలకు సంబందించిన విధంగానే సూచించిన మేరకు సేవలను అందించాలని ఈ విషయంలో ఏ మాత్రం అవినీతి పనులకు తావు ఇవ్వరాదన్నారు. గత 15 రోజుల్లో తాను జిల్లాల్లో పది మండలాల్లో పర్యటించానన్నారు. అంతటా సచివాలయాల పనితీరును మెరుగు పర్చేందుకు అవసరమైన చర్యలన్నీ తీసుకుంటామని చెప్పారు.

# చెత్త లారీ ఢీ కొనడంతో యువకుడు మృతి

**కర్నూలు అర్బన్ మే 6 ప్రభాతవార్త :**



బుధవారపేటలో విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచే సుకుంది. బంగి బద్రీనాథ్ (28), తండ్రి రంగస్వామి, బుధవారపేట నివాసి, ఈరోజు ఉదయం సుమారు 9:30 గంటల సమయంలో చెన్నకేశవ స్వామి ఆలయం సమీపంలో మునిసిపాలిటీ చెత్త సేకరణ లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. లారీ వెనుక టైరు ఎక్కడంతో తీవ్ర గాయాలు కాగా, స్థానికులు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు అతడిని వెంటనే కర్నూలు ప్రభుత్వాసుపత్రి (జిజిహెచ్)కు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. ఘటనపై మృతుడి తల్లి జయమ్మ ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపిన లారీ డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జిల్లా ఆరోగ్య సూచికలపై సమీక్ష సమావేశం

**: ఆరోగ్య సేవల మెరుగుదలపై అధికారులకు దిశానిర్దేశం**



**కర్నూలు హాస్పిటల్ మే 6 ప్రభాతవార్త :**

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. వై. కామేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఆల్ హెల్త్ ఇండికేటర్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. మలేరియా నియంత్రణ, ఎన్సీడీ, ఆర్‌బీఎస్కే, ఆరోగ్యశ్రీ పథకాల అమలు, సేవల నాణ్యత, డేటా నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పలు విభాగాల అధికారులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# బ్లాక్ స్పాట్‌ను అందంగా తీర్చిదిద్దిన ప్రణితమ్మకు ప్రశంసలు

**కర్నూలు మున్సిపల్, మే 6, ప్రభాతవార్తః**

నగరంలోని చెన్నమ్మ సర్కిల్ నుండి ముజఫర్ నగర్ వెళ్లె రహదారిలో ఉన్న ఒక బ్లాక్ స్పాట్‌ను అందంగా తీర్చిదిద్దడంపై నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్థానిక ఇంచార్జీ శానిటేషన్ ఇన్‌సె ్పక్టర్ ఎంజల్ ప్రణితను ప్రశంసించారు. బ్లా ్లక్‌స్పాట్ వద్ద కంచెను ఏర్పాటు చేసి మొక్కలు, బల్లలు, సర్వేక్షన్‌కు సంబంధించిన మార్గదర్శకాలు, సూచనల బ్యానర్లు, నీడ కోసం గ్రీన్ షెడ్డు ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించారు. దీంతో బుధవారం అక్కడికి వెళ్లిన కమిషనర్ శభాష్ అమ్మా అంటూ ఎంజల్ ప్రణితకు కితాబిచ్చారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ ్య పర్యవేక్షక యంత్రాంగం బ్లాక్ స్పాట్‌ను తీర్చిదిద్దిన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరు తమ తమ పరిధిలో వినూత్న ఆలోచనలను అచరణలోకి తీసుకురావాలని సూచించారు. బాగా పనిచేసేవారికి ప్రోత్సహిస్తామని




తెలిపారు. అంతకు ముందు కమిషనర్ కల్లూరు ప్రాంతంలోని వివిధ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు తనిఖీచేశారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఎల్‌ఆర్‌ఎస్ మేళా

**–నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**
**కర్నూలు మున్సిపల్, మే 6, ప్రభాతవార్తః**



అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్‌ఆర్‌ఎస్)కు ఇప్పటికే ధరఖాస్తు చేసుకున్నవారుప్రక్రియ పూర్తిచేసు కునేందుకు కర్నూలు నగరపాలక సంస్థ ప్రత్యేకంగా ఎల్‌ఆర్‌ఎస్ మేళాను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొ న్నారు. ఇప్పటికే దరకాస్తు చేసుకొని ఫీ-ఇంటిమేషన్ ఉన్న ధరఖాస్తుదారులు ఫీజు చెల్లించిన వెంటనే అప్రూవల్ ప్రొసిడింగ్స్ పొందవచ్చని షార్ట్‌ఫాల్ ఉన్న వారు అవసరమైన పత్రాలు సమర్పించి ఫీజు చెల్లించిన వెంటనే పొందవచ్చని పేర్కొన్నారు. ఈమేళాకు పట్టణ ప్రణాళిక అధికార యంత్రాంగం, ప్లానింగ్‌కార్యదర్శులు, ఎల్‌టిపిలు హాజరవుతున్నారు. గురు, శుక్ర వారాల్లో రెండు రోజుల పాటు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకుమేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ధరఖాస్తుదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఎల్‌ఆర్‌ఎస్ ధరఖాస్తు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసుకోవాలని కమిషనర్ సూచించారు.

# డోన్ పట్టణ ప్రజలు పోలీసు వారి సూచనలు పాటించండి

**: డి.ఎస్.పి పి శ్రీనివాస్**
**డోన్, మే 6, ప్రభాతవార్త :**



డోన్ నియోజకవర్గం లో ప్రజలు పోలీస్ వారి సూచనలు పాటించి ఇంటికి భద్రత కల్పించుకోవచ్చని డోన్ డిఎస్పి పి శ్రీనివాస్ అన్నారు బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లే సమయంలో డిఎస్పీ ఆఫీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు మీ వివరాలు ఇచ్చిన ఎడల మీ ఇంటికి భద్రత కల్పించబడనని డీఎస్పీ తెలిపారు అదేవిధంగా పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎవరైనా ఊరికి వెళ్లే వాళ్ళు తమ వివరాలను ఇచ్చి సదుపాయని సద్గుణం చేసుకోవాలని అదేవిధంగా ఇంటికి తాళాలు వేసి ఊర్లకు వెళ్లిన వివిధ కార్యక్రమాలకు వెళ్లిన లాక్ వేస్తే మాత్రం పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు అదేవిధంగా వేసవికాలం లో కొంతమంది ఇంటికి తాళం వేసి మిద్దెల పైన పండుకుంటే అవకాశం కూడా చాలామంది ఉంటారు కావున ఇంటిలోనే నిద్రించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు కావున పట్టణ మరియు మండల ప్రజలు నియోజకవర్గ ప్రజలు పోలీసుల సూచనలు పాటించి పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు డిఎస్పి కోరారు

# చెంచు గూడెములలో.. మా స్వామి మల్లన్న



**శ్రీశైలం ప్రాజెక్టు, మే 6, ప్రభాతవార్తః**

హిందూ ధర్మప్రచారంలో భాగంగా చెంచుగూడెములలో "మా స్వామి మల్లన్న మా చెంతకే కార్యక్రమాలు బుధవారం నాడు శ్రీశైలంలో స్థానిక మేకలబండలో ధర్మప్రచార కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ముందుగా బయలు వీరభద్రస్వామివారి ఆలయం నుంచి నిర్వహించబడిన శోభాయాత్ర మేకలబండ చెంచుగూడెంలో శ్రీస్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించడం జరిగింది. 7వ తేదీన మార్కాపురం జిల్లా చింతలలో నిర్వహింప పడుతుంది. బుధవారం నాడు ప్రారంభించిన కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, స్థానిక ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారి పి.వి.ఎస్. నాయుడు, ఏ.పి.డి ధర్మకర్తల మండలి సభ్యులు గుల్ల గంగమ్మ, దేవస్థానం అధికారులు, సంబంధిత దేవస్థానం సంబంధిత సిబ్బంది, ఐ.టి.డి.ఎ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ధర్మప్రచారంలో ముందుగా క్షేత్రపాలకుడైన శ్రీ బయలువీరభద్రస్వామికి విశేషపూజాదికాలు నిర్వ హించ బడ్డాయి. శ్రీబయలువీరభద్రస్వామివారి ఆలయం నుంచి మేకలబండ చెంచుగూడెంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కల్యాణవేదిక వద్ద వరకు దేవస్థానం ధర్మప్రచారరథంతో శోభాయాత్ర నిర్వహించబడింది. శోభాయాత్ర తరువాత కల్యాణో త్సవం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమములో ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ కల్యాణోత్సవ సంకల్పం పఠించబడుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా మరియు శుభప్రదంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడుతుంది. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లకు తలంబ్రాలను సమర్పించడం జరిగింది. ఆ తరువాత శ్రీ స్వామిఅమ్మవార్ల వస్త్రాల కొంగులను కలుపుతూ బ్రహ్మముడి వేయడం బడుతుంది. చివరగా శ్రీ స్వామిఅమ్మవార్లకు పున:పూజలు జరిపి ఆశీర్వచనం, భక్తులకు ప్రసాద వితరణ చేయబడుతుంది.ఈ కార్యక్రమములో పాల్గొనే చెంచు భక్తులందరికీ కూడా ఆశీర్వచనముతో శేషవస్త్రాలను (పురుషులకు పంచ కండువా మరియు మహిళలకు చీర – రవిక వస్త్రము) అందజేయ బడ్డాయి.



# పేకాట లో 85,000 నగదు, 9 సెల్‌ఫోన్లు స్వాధీనం

**ఆదోని క్రైమ్, మే6 ప్రభాతవార్త :**

ఆదోని మండలం ఇస్వీ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాటపై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి. నల్లప్ప ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మధిర ఎల్ఎల్సీ కాలువ సమీపంలో తనిఖీలు చేపట్టగా, పేకాట ఆడుతున్న 12 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొనీ ఒకరు పరారీ ఉన్నాడు. వారి వద్ద నుండి రూ.85,000 నగదు, 9 సెల్‌ఫోన్లు, అలాగే ఐదు మోటార్‌సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పేకాటవంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠినచర్యలు కొనసాగుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద విషయాలను పోలీసులకు తెలియజేయాలని అనీ సిఐ నల్లప్ప సూచించారు

# శివాలయ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే..

**: స్వాగతం పలుకుతున్న నాయకులు కార్యకర్తలు.**



**చాగలమర్రి మే 6 ప్రభాతవార్త :**

చాగలమర్రి మండలం, చింతలచెరువు గ్రామంలో నాయకుల ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన శ్రీ శివాలయ దేవస్థానం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగామాజీ శాసనసభ్యులు శ గంగుల బ్రిజేంద్రారెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి చావాలతో సత్కరించారు. అలాగే వేద పండితులు ఆయనతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ పత్తినారాయణ, చుండూరు వెంకటరమణ, హనుమంత రెడ్డి,శేషు రమేష్, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సుమంత్, అంకాల రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఓ.టి విభాగాల తనిఖీ



**కర్నూలు హాస్పిటల్ మే 6 ప్రభాతవార్త**

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శస్త్రచికిత్సల నిర్వహణ, సౌకర్యాలు మరియు రోగుల భద్రతపై సమీక్షించారు. వైద్య పరికరాల పనితీరును పరిశీలించి, అవి సక్రమంగా పనిచేయాలని సూచించారు. అత్యాధునిక పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఇన్ఫెక్షన్ల నివారణకు శానిటేషన్, స్టెరిలైజేషన్ ప్రక్రియల్లో ఎటువంటి రాజీ పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అధికారులు, వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి వన్ మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్స్" కార్యక్రమం

- మే మొదటి గురువారం నుంచి గ్రామ సభలు
- సమస్యల నమోదు, పరిష్కారానికి చర్యలు
- బనగానపల్లె రెవెన్యూ డివిజన్‌లో ఐదు మండలాల్లో అమలు

**బనగానపల్లె, మే 6 ప్రభాతవార్త :**

భూ సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "వన్ మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్స్" కార్యక్రమాన్ని బనగానపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో అమలు చేయనున్నట్లు ఆర్డిఓ నరేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రతి మండలంలో మే నెలకు ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, ఆ నెలలో నాలుగు సార్లు గ్రామ సభలు నిర్వహించనున్నారు. కార్యక్రమం ప్రకారం మొదటి గురువారం ప్రజల నుంచి సమస్యల నమోదు (రిజిస్ట్రేషన్) చేపడతారు. అనంతరం తదుపరి గురువారాల్లో నమోదైన సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారు. మే నెల నాలుగో వారానికి సమస్యల పరిష్కారానికి



చర్యలు తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో క్రింది గ్రామాలను ఎంపిక చేశారు: బనగానపల్లె మండలం – వెంకటాపురం గ్రామం కొలిమిండ్ల మండలం – మీర్జాపురం గ్రామం కోవెలకుంట్ల మండలం – అమ్మడాల గ్రామం ఆవుకు మండలం – చెర్లోపల్లి గ్రామం సంజామల మండలం – మిక్కినేనిపల్లి గ్రామం ఈ గ్రామాల్లో సంబంధిత తహసీల్దార్లు, వారి సిబ్బంది మరియు వివిధ శాఖల అధికారులు గ్రామ సభలకు హాజరై రైతులు, ప్రజల సమస్యలకు సంబంధించిన వినతిపత్రా లను స్వీకరిస్తారు. అనంతరం ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు చేపడతారు. ప్రతి గ్రామాన్ని భూ సమస్యలు లేని రెవెన్యూ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ నరేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు.